


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 324 మంగళవారం 19-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

# రేవంత్ రెడ్డి ఓ చేతకాని దద్దమ్మ

**శాంతి భద్రతలు కంట్రోల్ చేయలేని అసమర్థుడు**

**పాలనచేతకాక, నన్ను అడ్డకుంటావా..?**

**సిఎంపై నిప్పులు చెరిగిన ఎంపీ డీకే అరుణ**



**హైదరాబాద్,నవంబర్18:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ చేతకాని దద్దమ్మ అని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ నిప్పులు చెరిగారు. కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్లకు వెళ్తున్న ఎంపీ డీకే అరుణను పోలీసులు మొయినాబాద్ వద్ద అడ్డుకున్నారు. ఆమెను అరెస్టు చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడు తూ.. పాలనచేతకాక, నన్ను అడ్డకుంటావా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజకవర్గం కొడంగల్‌లో శాంతి భద్రతలు కంట్రోల్ చేయలేని అసమర్థుడు రేవంత్ రెడ్డి అని ఆమె మండిపడ్డారు. ఇక ఎంపీ అరుణతో పాటు మరో ఎంపీ ఈటల రాజేందర్, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు.లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు.

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

**50 రోజుల్లో రుణ మాఫీ చేశాం**

**రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వెసం**

**ప్రధానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదు**

**మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి**



**పుణే,నవంబర్18:** తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధానమంత్రి మోదీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి.. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయకపోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. 16 నెలల పాటు రైతులు ధర్నాలు, ఆందోళనలు చేశారన్నారు. ఆ సమయంలో 700 మందికిపైగా రైతులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

# సీఎంని చంపిన వ్యక్తికి క్షమాభిక్ష ప్రసాదిస్తారా?

**- బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్షపై 2 వారాల్లో చెప్పండి - రాష్ట్రపతిని కోరిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ,నవంబర్18:** బల్వంత్‌సింగ్ రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌ను రాష్ట్రపతి ముందు సమర్పించాలని రాష్ట్రపతి కార్యదర్శి సుప్రీంకోర్టు ఆదేశించింది. రెండు వారాల్లో క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించాలని రాష్ట్రపతిని సుప్రీంకోర్టు కోరింది. అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో రాజోనాకు మరణశిక్ష విధించబడింది. దీంతో నిందితుడు రాష్ట్రపతికి క్షమాభిక్ష పిటిషన్‌ను దాఖలు చేశాడు. క్షమాభిక్ష పిటిషన్‌ను పరిష్కరించడంలో జాప్యం కారణంగా..శిక్షను తగ్గించి, విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాజోనా సుప్రీంకోర్టులో దరఖాస్తు చేశారు.

నిర్ణీత గడువులోగా క్షమాభిక్ష పిటిషన్‌ను పరిశీలించ కపోతే ఉపశమనం కోసం పిటిషనర్ అభ్యర్థనను పరిశీలిస్తామని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను డిసెంబరు 3వ తేదీకి వాయిదా వేసింది.పంజాబ్ సచివాలయం.ఉదయం 12 గంటలు.. కారులో కూర్చున్న ముఖ్యమంత్రి బియాంత్‌సింగ్.. ఎవరితోనే మాట్లాడు తున్నాడు. సరిగ్గా ఇదే సమయంలో అక్కడికి వచ్చిన ఓ మానవ బాంబు తనను తాను పేల్చుకున్నాడు. ఈ సంఘటనలో సీఎం బియాంత్ సింగ్ అక్కడికక్కడే విగతజీవిగా మారగా.. మొత్తం 16 మంది కూడా చనిపో యారు. ఈ హత్యాకాండకు పాల్పడిన ఇద్దరికి ఉరిశిక్ష, మరో ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష తీర్పును కోర్టు ప్రకటించింది. ఈ ఘటన సరిగ్గా ఇదే రోజున 1995 లో జరిగింది. భారతదేశానికి స్వాంతంత్ర్యం వచ్చినప్పటి నుంచి పంజాబ్‌లో అల్లర్లు, ఆందోళనలు సర్వసాధారణంగా మారాయి. ఎప్పుడు ఏదో ఒక చోట హింస జరిగేది. ఆందోళనలకు పుల్‌స్టాప్ పెట్టేందుకు కేంద్రం చాలా సార్లు అక్కడ రాష్ట్రపతి పాలన విధించింది. 1987 లో కూడా కేంద్రం రాష్ట్రపతి పాలనకు ఆదేశించింది. నాలుగేండ్ల తర్వాత అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు జరుపగా, కాంగ్రెస్ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రిగా బియాంత్ సింగ్ నియమితులయ్యారు. వేర్పాటువాదంతో హింసకు పాల్పడుతున్న ఖలిస్తానీ తీవ్రవాదుల సమస్య బియాంత్ సింగ్ ముందు పెద్ద సవాల్‌గా నిలిచింది.

# టిటిడి బోర్డు సంచనలన నిర్ణయం

**శ్రీవాణి ట్రస్ట్ రద్దు చేస్తున్నట్లు ప్రకటన**

**పర్యాటక శాఖ ద్వారా దర్శనం టిక్కెట్లు కూడా రద్దు**

**ప్రతినెలా మంగళవారం తిరుపతి స్థానికులకు ధర్శనం**

**తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా నిషేధం**

**ప్రైవేట్ బ్యాంకుల నుంచి ఖాతాల ఉపసంహరణ**



**తిరుమల,నవంబర్18:** టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. పర్యాటకం ద్వారా దర్శన టికెట్లను కేటాయించే పద్దతిని కూడా పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకించింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది.


సర్వదర్శనానికి వచ్చే భక్తులకు 2 నుంచి 3 గంటల్లోగా దర్శన భాగ్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని తితిదే నిర్ణయించింది. తితిదేలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ మేరకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టు రద్దు చేయాలని నిర్ణయించారు. సమావేశం వివరాలను బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. శ్రీనివాస సేతు పైవంతెన కు గరుడ వారధిగా నామకరణం చేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. తిరుమల డంపింగ్ యార్డు లోని చెత్తను 3 నెలల్లో తొలగిస్తామి అన్నారు. తిరుమలలో రాజకీయాలు మాట్లాడకుండా చర్యలు తీసుకుం టామని కూడా తెలిపారు. ప్రైవేటు బ్యాంకుల్లో నగదును ప్రభుత్వ బ్యాంకుల్లోకి బదలాయిస్తామని, శారదా పీఠం లీజును రద్దు చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఛైర్మన్ తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ముంతాజ్ హోటల్ అనుమతులు రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుపతి ప్రజలకు ప్రతినెల మొదటి మంగళవారం దర్శనానికి అవకాశం కల్పిస్తాం అని బీఆర్ నాయుడు పేర్కొన్నారు. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిం చినట్లు వెల్లడించారు.

# మణిపూర్ హింసపై అమిత్ షా మరోసారి సమావేశం

**శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష**

**శాంతిభద్రతలను కాపాడాలని బలగాలకు సూచన**

**50 కంపెనీల అదనపు కేంద్ర బలగాల మోహరింపు**



**న్యూఢిల్లీ,నవంబర్18:** మణిపూర్‌లో హింస ఆగడం లేదు. రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతల పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరుసగా రెండో రోజు అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించిన ఆయన శాంతిభద్రతలను కాపాడాలని భద్రతా బలగాలు, రాష్ట్ర ఏజెన్సీలకు సూచించారు. రాష్ట్రంలో భద్రత కోసం 50 కంపెనీల అదనపు కేంద్ర పోలీసు బలగాలను షా పంపించారు. సోమవారం జరిగిన సుదీర్ఘ సమావేశంలో సీనియర్ భద్రతా అధికారులతో హోంమంత్రి పరిస్థితిని వివరంగా సమీక్షించారు. అలాగే.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కేంద్ర పోలీసు బలగాలు, రాష్ట్ర పోలీసులను అమిత్ షా కోరారు. మరోవైపు.. మణిపూర్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర పోలీసు బలగాల మోహరింపును కూడా పెంచుతోంది. 50 అదనపు కంపెనీల కేంద్ర పోలీసు బలగాలను అక్కడికి పంపుతోంది. ఇంతకు ముందు కూడా కేంద్రం 20 కంపెనీల బలగాలను అక్కడకు పంపించింది. మణిపూర్‌లో తాజా హింసాత్మక సంఘటనల కారణంగా పెరుగుతున్న ఉద్రిక్తత దృష్ట్యా.. కేంద్రమంత్రి అమిత్ షా ఆదివారం మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని అసంపూర్తిగా వదిలివేసి, నార్త్ బ్లాక్‌లోని సీనియర్ భద్రతా అధికారులతో అత్యవసర సమావేశంలో మణిపూర్‌లోని పరిస్థితిని సమీక్షించారు. మణిపూర్‌లో హింసాత్మక ఘటనల అనంతరం పలు జిల్లాల్లో కర్ఫ్యూ విధించడంతోపాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు కూడా బంద్ కావడం గమనార్హం. హింసాత్మక సంఘటనల తరువాత.. ఆగ్రహంతో కొందరు కొంతమంది ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను ధ్వంసం చేసి తగులబెట్టారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితిని సృష్టించారు.

# దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ

**సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవా?**

**లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారు**

**గిరిజన రైతులను అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు**

**తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలి**

**భూములను ప్రభుత్వం బలవంతంగా గుంజుకుంటోంది**

**లగచర్ల ఘటన చిన్నదేమీ కాదు..**

**ఈ ఘటనపై ప్రధాని, రాహుల్ గాంధీ స్పందించాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



**న్యూఢిల్లీ,నవంబర్18:** మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు డిమాండ్ చేశారు. లగచర్ల బాధితులతో కలిసి ఆయన జాతీయ మానవహక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం బాధితులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో దేశానికి తెలియాలని.. పేద గిరిజనుల భూములను రేవంత్ సర్కార్ బలవంతంగా గుంజుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. అర్ధరాత్రి పోలీసులు, ప్రైవేటు వ్యక్తులతో కలిసి దళిత రైతుల ఇళ్లపై దౌర్జన్యకాండ జరుగుతుందని.. సీఎం బ్రదర్ గిరిజన రైతులపై దాడి చేసినా కేసులుండవని విమర్శించారు. ప్రజాప్రతినిధి కాకున్నా సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలుకుతున్నారన్నారు. రాజ్యాంగ రక్షకుల మంటున్న రాహుల్ సీఎం నియోజక వర్గంలో దమనకాండ స్పందించాలన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళలపై పోలీసుల దాడి చేశారని.. గిరిజన రైతులపై అక్రమంగా అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారన్నా రు.లగచర్ల ఘటనపై ప్రధాని మోదీ, రాహుల్, ఖర్గే ఎందుకు స్పందించరు? అంటూ ప్రశ్నించారు. మణిపూర్, లక్షద్వీప్ కంటే లగచర్ల ఘటన చిన్నదేమీ కాదని.. సీఎం సోదరుడి కంపెనీ కోసమే ఇంతమంది గిరిజనులు బాధపెడు తున్నరని ఆరోపించారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లు బీజేపీ నాటకాలు ఆడుతుందని.. సీఎం నియోజకవర్గంలో జరుగుతున్న దమనకాండపై స్పందించాలని డిమాండ్ చేశారు. పేద గిరిజనుల బాధ రాహుల్‌గాంధీకి కనిపిస్తలేదా?.. లగచర్లపై అర్ధరాత్రి దమనకొండ బీజేపీకి కనబడడం లేదా? అంటూ నిలదీశారు. కొడంగల్‌లో 3వేల ఎకరాల్లో ఫార్మా విలేజీ కోసం సీఎం నిర్ణయించారని.. రైతులకు నోటీసులు ఇచ్చి.. వాటిని తిరస్కరించిన వారిని బెదిరిస్తున్నా రన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది.. రాహుల్ ఇప్పటికైనా స్పందించాలని.. రైతులతో చర్చలు జరిపేందుకు ఎవరూ ముందుకురావడం లేదన్నారు. ఫార్మా సిటీ కోసం మా హయాంలో 14వేల ఎకరాల భూమిని సేకరిస్తున్నారని.. తమ హయాంలో ఆ రైతులందరినీ ఒప్పించి భూములను సేకరించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని.. మా బీఆర్ఎస్ నేతలందరూ జాతీయ మానవహక్కుల, మహిళా హక్కుల కమిషన్‌ను కలిశారన్నారు. ఎస్టీ హక్కుల కమిషన్ సైతం కలిసి లగచర్ల దమనకాండ వివరించారన్నారు.

## ఆర్యవైశ్య వనభోజన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో

# కార్యక్రమం విజయవంతం

**వన భోజన మహోత్సవకమిటీ సేవలు అదుర్స్**

**ఆర్యవైశ్య వనభోజన మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**తొలి సమయం ఇల్లందు నవంబర్18**

మండల పట్టణ ఆర్యవైశ్య మహాసభసంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య వనభోజనం మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కమిటీ ని వారిలో అధ్యక్షుడుగా కండె రమేష్ (శ్రీ హరి హర క్షేత్ర దేవాలయ కమిటీ డైరెక్టర్), ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సుబ్బారావు (ప్రముఖ అడ్వకేట్) కోశాధికారి ఎలుగూరి మధు (సీనియర్ ఆర్యవైశ్య సంఘ నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త), కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ ల సంయుక్త నిర్వహణలో రొంపేడు దగ్గరలోని సైదులు మామిడి తోట నందు ఆదివారం రాత్రి వరకు వనభోజన మహోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించ బడ్డాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇల్లందు మండల ,పట్టణ, గుండాల ప్రాంతాల నుండి ఆర్యవైశ్యులు వేలాదిగా స్థానికంగా ఉన్న ఆర్యవైశ్యుల బంధు వర్గం కూడా పాల్గొన ఎలాంటి ఇబ్బందులు లేకుండా వన భోజనం మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాటుచేసిన కమిటీ అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి గత వారం రోజులుగా పర్యవేక్షిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.. ఏ ఒక్కరికి కూడా ఇబ్బంది కాకుండా అన్ని ఏర్పాట్లు దగ్గర ఉండి చూసుకున్నారు.. మొదటి బంతిలో వడ్డించిన ప్రతి ఆహార పదార్థం చివరి బంతి వరకు ఎలాంటి లోటు లేకుండా ఆర్యవైశ్యులు అందించడంలో కృషి చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుటుంబాలన్నీ సపరివార సకుటుంబ సమేతంగా వనభోజన మహోత్సవం లో పాల్గొన్నారు., ఈ వనభోజనాలలో సుమారు దగ్గర దగ్గర 1000 మంది ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొని ఉదయం నుండి సాయంత్రం వరకు సత్యనారాయణ వ్రతం, వన్ మినిట్ గేమ్స్, సినీతంబోలా, మిమిక్రీ, మ్యాజిక్ షో మరియు డాన్సులు లాంటి వివిధ రకాలైన వినోద కార్యక్రమాల మధ్య కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రుల నడుమ వారి సమయాన్ని ఎంతో సంతోషంగా గడిపారు., నిత్యం వ్యాపారం పై దృష్టి సారించేవారు ఆదివారం ఉల్లాసంగా గడిపారు. గత 15



రోజుల నుండి ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో కండె రమేష్ అధ్యక్షులుగా, తాటిపల్లి సుబ్బారావు ప్రధాన కార్యదర్శిగా, యెలుగూరి మధుబాబు కోశాధికారిగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకుని ఆర్యవైశ్య కుటుంబాల అందరి సహకారం తీసుకొని ఈ వనభోజనాన్ని ఏర్పాటు చేశారు., మరి ఈ వనభోజనాలు విజయవంతమైన సందర్భంగా నిర్వహణ కమిటీ వారు సహకరించిన ఆర్యవైశ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో కూడా ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ లు నిర్వహించే ప్రతి కార్యక్రమానికి ఇదే విధంగా తమ సహకారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు., వన భోజనాలు విజయవంతం చేసినందుకు వనభోజన నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శి మరియు కోశాధికారులకు ఇల్లందు మండల మరియు పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మరియు వాసవి క్లబ్ అధ్యక్షులు పుల్లూరు సతీష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం నిర్వహించిన ఈ కమిటీ అత్యంత చురుకుగా పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కండె రమేష్, తాటిపల్లి సుబ్బారావు, ఏలూగూరు మధు ముందుండి కార్యక్రమాలు విజయవంతం చేస్తారని చెప్పడం అందరికీ తెలిసిన విషయమే.. రాబోయే కాలంలో కూడా ఏ కార్యక్రమం నిర్వహించిన ఇదే కమిటీ కమిటీ ముందుండి చేయాలని పట్టణ మండల ఆర్యవైశ్యులు కోరుతున్నారు

## నేడు ఇల్లందులో జరిగే

# సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయండి

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 18:**

భారత కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) ఇల్లందు మండల 8వ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు, సిపిఎం కార్యాలయం లో జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో మంగళ వారం 19వ తేదీన సిపిఎం మండల మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు సిపిఎం పార్టీ మహాసభలు జరుగుతాయని, ఇప్పటివరకు నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు, పార్టీ నిర్మాణాన్ని సమీక్షించుకుని ప్రస్తుత పరిస్థితుల్లో రాబోయే మూడు సంవత్సరాలు ఏ అంశాల మీద పనిచేయాలో దిశా నిర్దేశం మహాసభలో తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, పి సోమయ్య,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఎజె రమేష్ గార్లు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభలకు మండలం లో ఉన్న సిపిఎం పార్టీ సభ్యులు హాజరవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ మహాసభలో మండలం లో ప్రజలు ఎదుర్కొం




టున్న భూమి ,ఇందిరమ్మ ఇళ్లు ఇండ్లు, ఇండ్ల స్థలాలు,సింగరేణి ఓసి నిర్వాసితులు, కార్మికుల, రైతు, వ్యవసాయ కూలీల సమస్యల గురించి చర్చించి సమస్యల పరిష్కారం కోసం పోరాటాల రూపకల్పన చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ , ఆలేటి కిరణ్ కుమార్ మన్యం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. సుందరయ్య నగర్ లో మహాసభ ఏర్పాట్లను జైభున్నిసా, కోడెం బోస్,అబ్బాస్, విజయ్ మోహన్ సింగ్,సోమ సుజాత కృష్ణ, బోయిన రాజ శేఖర్, బోయిన పద్మ, రాంభరోస్, పూసల చంద్రు,కోడెం బాయమ్మ తదితరులు మహాసభ అలంకరణ ఏర్పాట్లు చేస్తున్నారు.

## లగచర్ల లో అక్రమంగా గిరిజన నాయకులు కార్యకర్తలను అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

**అరెస్ట్ చేసిన సేవాలాల్ సేన నాయకులను,**

**కార్యకర్తలను వెంటనే బేశరథగా విడుదల చేయాలి**

**వాంకుడోత్ రమేష్ నాయక్**

**సేవాలాల్ సేన తెలంగాణ ఇల్లందు మండల అధ్యక్షులు**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 18:**



లగచర్లకు గిరిజన రైతులకు అండగా నిలబడి పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు,కార్యకర్తలను మరియు అన్ని గిరిజన సంఘాల నాయకులను రాష్ట్రవ్యాప్తంగా రాత్రి నుండి అక్రమంగా అరెస్టు చేస్తున్నారాని వాంకుడోత్ రమేష్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ అరెస్టులను సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది అన్నారు అరెస్టు చేసిన నాయకులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలి లేని పక్షంలో ఇంకా భారీ ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఎదుర్కొంటా మని మా లంబాడీల భూమి జోలికి వస్తే ఎవరినైనా వదిలిపెట్టేది లేదని లగచర్ల బాధితులకు అండగా ఉంటామని లగచర్ల బాధితులు రైతులు వారి అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సేవాలాల్ సేన చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయాలని కుట్రతో రేవంత్ రెడ్డి సర్కారు చేస్తున్న కుట్ర అన్నారు ఈ అక్రమ అరెస్టులు అందుకోసమే అన్నారు వెంటనే బేషరతుగా అరెస్ట చేసిన నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు

## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో

# పాల్గొన్న ఎమ్మెల్యే జిఎస్ఆర్



**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 18:**

భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం భాగిర్థిపేట గ్రామంలో కనుల పండువగా కొనసాగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పలువురు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసుల

# పరిస్థితి దుర్భరంగా ఉన్నది

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 18:**



తెలంగాణలో ఆదివాసీల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉన్నదని ఆదివాసి జేఏసీ జిల్లా నాయకులు పెండెకట్ల యాకయ్య దొర గవర్నర్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా విద్య వైద్యం సదుపాయం అందుబాటులో లేక ఎంతోమంది ఆదివాసులు నిరాశ్రయులు అవుతున్నారు ఆవేదన పడ్డారు.ఏజెన్సీ ప్రాంతంలో పూర్తిగా విద్యా వైద్యం అందుబాటులో లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక ఎంతోమంది మృత్యువాత పడుతున్నారు. అన్నారు.చదువుకునే ఆర్థిక స్తోమత లేక చదువుకోలేని పరిస్థితిలో చదువు నిష్పత్తి పడిపోతున్నది అన్నారు. వైద్యం అందని పరిస్థితిలో గర్భిణీ స్త్రీలకు కూడా ఎటువంటి రహదారి సౌకర్యం లేక చవ్ల లలో తీసుకొని కాడే కట్టుకొని పోతున్నారు అన్నారు సరైన అంబులెన్స్ సదుపాయాలు కూడా అందుబాటులో లేవు అన్నారు. వర్షాకాలంలో సరైన బ్రిడ్జి మార్గంలేక రాకపోకలు కూడా ఇబ్బందికి గురవుతున్నారు అన్నారు. మరి ముఖ్యంగా ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములు 2005కి ముందు సాగు చేసుకుంటున్న పోడు భూములను కూడా ఫారెస్ట్ అధికారులు లాక్కొని ట్రెన్చ్ కొట్టి ఆదివాసులకు భూములు మీద హక్కు లేకుండా చేస్తున్నారు అన్నారు కావున పోడు మీద ఆధారపడిన ఆదివాసులకి మనిషికి 5 ఎకరాలు ఏర్పాటు చేసేలా ఫారెస్ట్ అధికారులకు కోరుతున్నాను అన్నారు. 1, ఆదివాసిలకి ముఖ్యంగా విద్యా వైద్యం అందుబాటులోకి తేవలసిందిగా కోరుకుంటున్నానుఅన్నారు. 2, చదువుకోలేని ఆర్థిక సోమత లేని ఆదివాసులకు ప్రభుత్వమే బాధ్యత వహించి ప్రభుత్వమే అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటున్నాను అన్నారు. 3, ముఖ్యంగా పొడభూముల సమస్యను పరిష్కరించి ప్రతి ఒక్కరికి ఐదు ఎకరాలు కల్పించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు. 4, ఖమ్మం జిల్లా విశిష్టత దాని యొక్క నైసర్గిక స్వరూపాన్ని బట్టి అక్కడ ఆదివాసుల ప్రాంతం ఎక్కువగా ఉన్నది అన్నారు కాబట్టి అక్కడ ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి అన్నారు. కొమరం భీం గారి పెద్ద విగ్రహం అలాగే ఆదివాసుల పురాతన చరిత్ర కు సంబంధించి మరియు విద్యార్థులకు అందుబాటులో అన్ని సదుపాయాలు కలిగిన జిల్లా గ్రంథాలయం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని తమరిని వేడుకుంటున్నాను అన్నారు.

### లగచర్లలో గిరిజన ప్రజలపై జరిగిన ఘటనను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు

# జాటోతు హుస్సేన్ నాయక్ వినతి పత్రం

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 18:**
లాగచర్లలో గిరిజనులపై జరిగిన ఘటనకు సంబందించిన సమాచారాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ జాటోత్ హుస్సేన్ నాయక్ కు డాక్టర్ రామచంద్రునాయక్, ఎంపీ బలరాం నాయక్, బాలు నాయకులు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని అస్థిరత పరిచే కుట్ర చేస్తున్నారు. అ .బిఆర్ఎస్ దుష్ట పాలనలో వేముల ఘాట్‌లో రైతు ఆత్మార్పణ,రైతులకు సంకెళ్లు.దళితులను ట్రాక్టర్‌తో తొక్కించిన ఘటనలు మరిచారా?రైతుల సమస్యలు వినడానికి, పరిష్కరించ డానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అన్నారు రాష్ట్ర ప్రభుత్వాన్ని,పరిపాలనను అస్థిరత పరచాలన్న కుట్ర జరుగుతోం దని,అన్నారు అధికారం కోల్పోయామన్న అక్కసుతో అమాయకులైన రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని బి ఆర్ ఎస్ ప్రయత్నిస్తోందనిఅన్నారు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్‌కి తెలిపారు .చిల్లర, అవకాశవాద, కుట్రపూరిత రాజకీయాలతో మనుగడ సాగించలేరనే విషయాన్ని బిఆర్ఎస్ గుర్తించాలని హితవు పలికారు.పార్టీ ఉనికి కోసం అమాయక రైతులను బలిపెట్టవద్దని ఆ పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లగచర్లలో ప్రజలు,అక్కడి రైతుల సమస్యలు తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్‌తో సహా అధికారులు వెళ్లినపుడు,ఎలాంటి చర్చకు ఆస్కారం



ఇవ్వకుండానే దాడికి పాల్పడడం నీచం,అత్యంత హేయమైన చర్య.జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై రాళ్లు, కర్రలతో దాడి చేశారంటే దానివెనుక భారీ కుట్ర కోణం దాగి ఉందని అర్థమవుతుంది.రైతులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ,స్థానికుల సమస్యలను వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ ఈలాంటి కుట్రపూరితచర్యలకు పాల్పడడం దురదృష్టకరం.రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ ఉద్దేశం కాదు,వారి సమస్యలను వినడానికి,పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది.ప్రజాస్వామ్య యుతంగా వెళ్తుంది.రైతుల ముసుగులో అధికారులను చంపే ప్రయత్నం చేయడం మంచిపద్ధతి కాదు.సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటుంది

# తెలంగాణ సంబరాలలో..ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి 18**
గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సంబరాలలో భాగంగా సోమవారం వెలుగు మండల సమైక్య ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఏపిఎం రవివర్మ మహిళా సంఘం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళా సంఘంలో లేని మహిళలను సంఘాలలో చేర్పించడం, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా రుణ బీమా పథకం, ప్రమాద బీమా పథకం, పాఠశాల కమిటీల ఏర్పాటు, విద్యార్థులకు యూనిఫాంల తయారీ, డ్వాక్రా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజీ కార్యక్రమం, వడ్డీ లేని రుణాలు, ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు, జిల్లా సమైక్య భవనాల నిర్మాణం




లాంటి పథకాలతో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల సమైక్య అధ్యక్షురాలు బి మంజుల, మండల సమైక్య కార్యదర్శి పి శిరీష, సీసీలు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గాజుల బాబురావు, గ్రామ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

### పివైఎల్ -పిఓడబ్ల్యు దశల వారి ఆందోళన

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 18:**
రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి అడ్డు అదుపూ లేకుండా, తారాస్థాయికి చేరిందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. సోమవారం పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో చంద కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. అయినా పాలకులకు ఏమి పట్టడం లేదన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నా రన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై




ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించను న్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి రాకేష్ పి ఓ డబ్ల్యు పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సావిత్రి, ధరావత్ దేవా, కేచ్చల కల్పన కొర్సా రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు యనగంటి గణేష్ నాయకులు పూనేం మంగయ్య కుమార్ కోటి సరోజిని ముత్తక్క దుర్గక్క సరిత భూలక్ష్మి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్

## పాఠశాలలో రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 18:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో రాజ్య స్వర్గీయవాలు వైజ్ఞానిక ప్రదర్శన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన ఘనంగా ప్రారంభ మైనది, ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరాచారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జగపతి రాజు, వరంగల్ నియోజకవర్గస్థాయి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ,సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారిని స్వరూపారాణి గారు మరికొందరు ప్రముఖులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సు ను ప్రారంభించారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో పలు పాఠశాలల నుంచి విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించి అభినందించారు.

### నాగదేవుని గుడి నిర్మాణానికి

# భూమి పూజ

**తొలి సమయం జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 18:**
భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పిడిసిల్ల మాజీ ఎంపీటీసీ దండ వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నల్ల లింగారెడ్డి లు మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో బస్టాండ్ కూడలి వద్ద పది లక్షల రూపాయలతో నాగదేవుని గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఎల్లారెడ్డి పల్లి గ్రామంలో నాగదేవుడు గత 24 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నాగుల పంచమి ముందు రోజు నుంచి కనబడుతూ ప్రజలందరినీ దీవిస్తూ..చుట్టుపక్క గ్రామాలలో ఉన్నటువంటి భక్తులందరికి కోరుకుంటున్న వరాలిస్తున్న నాగదేవునికి గుడి నిర్మించాలనే ఉద్దేశంతో మన ప్రియతమ నాయకులు భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 10 లక్షల రూపాయలతో గుడి నిర్మాణానికి నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూస సుమన్, చర్లపల్లి శ్రీధర్, గొడిశాల రవి, గొడిశాల స్వామి, బొచ్చు నర్సయ్య, కల్లపల్లి ప్రభాకర్, మేకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



### ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే జిఆర్ఎస్



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 18**
గణపురం మండల పరిధిలోని బుద్ధారం గ్రామంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ డిఆర్డిఏ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు దాన్యం వికరించి నష్టపోవద్దని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్,మండల నాయకులు,పిఎసిఎస్ చైర్మన్ మరియు డైరెక్టర్లు యూత్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ సోదా రామకృష్ణ



**తొలి సమయం, జయశంకర్ భూపాలపల్లి 18:**
నార్త్ నాందేడ్ అసెంబ్లీ నియోజకవర్గ అబ్జర్వర్ గా వెళ్ళి నార్త్ నాందేడ్ నియోజకవర్గం లో కార్యక్రమాలలో ఆనంద్ మర్చల్ వాల్మీకి రాష్ట్ర నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అబ్దుల్ సత్తార్ తో కలసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు గోకుల్ నగర్, దత్తు నగర్, వాల్మీకి నగర్ లలో పలు సమావేశాలు ఏర్పాటు చేసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన వాల్మీకి యూత్ ఫ్రంట్ నాయకులు అఖిల భారతీయ సఫారీ మజ్దూర్ కాంగ్రెస్ నాయ కులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనాభా పెరుగుదలతో వనరుల కొరత !

**తొలి సమయం హైదరాబాద్,** జనాభా పెరుగుదల వనరులకు ముప్పుగా పరిణమించనుంది. ఆరత్లాంటి దేశాలు ఇప్పటికే జనాభాతో సమస్యలు ఎదర్కొంటోంది. మేమిద్దరం..మాకిద్దరు.. అన్న నినాదం చాలా పాతది. మళ్లీ ఇప్పుడు ఆ నినాదాన్ని విధానంగా తీసుకుని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. జనాభా నియంత్రణ అన్నది అన్ని వర్గాలకు,కులాలకు సమానంగా ఉండాలి. దీనిలో నియంత్రణ అన్నది ఉండరాదు. దీనికితోడుయువత జనాభాతగ్గుతోందన్న ఆందోళన కూడా ఉంది. జనాభా నియంత్రణ అత్యవసర, తక్షణ చర్యగా మారాలి. కేంద్ర,రాష్ట్రాలు జనాభా నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలి. జనాభా నియంత్రణ అన్నది దేశ విశాల ప్రయోజన చర్యగా గుర్తించాలి. ఇందులో ఎలాంటి భేషజాలకు పోరాదు. ఎలాంటి బుజ్జగింపులకు తావుండరాదు. అలాగే మతాల ఆధారంగా జనాభాపై ఆంక్షలుఉండరాదు. దేశంలో జన విస్ఫోటనంతో ఇప్పటికే ఆహారభద్రత ఆందోళనకరంగగా మారింది.నిరుద్యోగం పెరిగుతోంది. వనరులు రోజురోజుకూ హరించుకుపో తున్నాయి. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా ఆకలిగొన్నవారు కోట్లలోనే ఉంటున్నారు. ఉన్నవారికే తిండీగుడ్డా, గూడు లేకుండా పోతుంది. ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం ఒక ఎత్తయితే మనదేశ జనాభా మరింతగా పెరిగి చైనాను అధిగమించింది. దాదాపు 140 కోట్లు అంటున్నా ...145 కోట్లు ఉండవచ్చని అంచనా.రానున్న జనాభా లెక్కల సేకరణలో ఇది మరింత స్పష్టత రానుంది. జనాభా పెరుగుదలపై ఐక్యరాజ్యసమితి లెక్కలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. దీనికితోడు పట్టణీకరణతో ప్రకృతి ధ్వంసం అవుతోంది. కాలుష్యం పెరుగుతోంది. సహజవనరులపై దాడి జరుగుతోంది. జనాభా నియంత్రణపై దేశంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గతంలో ఇద్దరు లేక ముగ్గురు అన్న నినాదం బాగా ప్రాచర్యం అయ్యింది. ఇకపోతే పెరుగుతున్న జీవనప్రమాణాల కారణంగా మరణాల రేటు కూడా తగ్గుతోంది. దీంతో వృద్దుల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈక్రమంలో దేశంలో ఆహారకొరత రాకుండా చూసుకోవాలి. వనరులు దెబ్బతినకుండా చూసుకోవాలి. ఉన్నవారందరికి గాలి,నీరు సక్రమంగా అందుతుందా లేదా అన్నది కూడా అంచనా వేసుకోవాలి. జనభా పెరుగుదల మానవాళి చరిత్రలో ఓ మైలురాయిగా మారిన నేపథ్యంలో నియంత్రణ కూడా మనచేతుల్లోనే ఉందని గుర్తించి ముందుకు సాగాలి. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్ల లో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి ఇప్పటికే పేర్కొంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు. ఈలెక్కల అంచనాల మేరకు భారత్‌లోనే జన విస్ఫోటనం విపరీతంగా ఉంది. దీనిని అభివృద్ధిగా కంటే తిరోగమనంగానే చూడాలి. జనాభాను పెంచుకుంటూ పోతే వారికి తినడా నికి తిండికూడా పెట్టలేని దౌర్భాగ్యానికి చేరుకోగలమని గుర్తించాలి. ఎవరికి వారు దీనిపై నియంత్రణ పాటించాలి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదర్కొని ముందుకు సాగతున్నారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా అన్న లెక్కలు వేసుకుని, అందుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంబించాలన్నది చర్చచేయాలి. జనాభా విస్ఫోటనం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. చైనాలో ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం జనాభాను నియంత్రించగలిగింది.

ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయి. రష్యాలాంటి చలిదేశాల్లో ఇది ఆహ్వానించదగ్గదే. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అయితే ఎంతమందిని కనాలన్నది ప్రభుత్వం నిర్ణయించాలి. దేశంలోని వనరులను, ఆర్థిక స్థితిగతులను బట్టి జనాభా నియంత్రణ ఇప్పుడే తక్షణావసరమైన చర్యగాచూడాలి. పిల్లలను కంటూ పోతే అటు తల్లికి, ఇటు దేశానికి తీరని నష్టం వాటిల్లగలదు. తల్లి ఆరోగ్యం దెబ్బతిన్నట్లుగానే దేశసౌభాగ్యం కూడా దెబ్బతినగలదు. అందువల్ల దేశంలో ఏకీకృత జనాభా విధానం రావాలి. జనాభా నియంత్రణ అన్నది నిరంకుశంగా మారాలి. కొన్నేళ్ల పాటు ఇలా చేస్తూ పోతే తప్ప మన జానాభాను అదుపులో పెట్టుకోలేం. ఇందుకు కేంద్రం తక్షణంగా స్పందించాలి. తక్షణ చర్యలు చేపట్టాలి. జనాభా నియంత్రణ అన్నది యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి. ఇందుకు కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అలాగే ఇందుకు చట్టం చేసి ముందుకు సాగితేనే దేశం పురోగమించగలదు. యువతను ఇందుకు అనుగుణంగా చైతన్యం చేయాలి.

# డిఎస్సీ నిరుద్యోగులకు మరింత ఎదురుచూపు

**• వర్గీకరణ తీర్పు అమలు చేసే పనిలో ప్రభుత్వం • వర్గీకరణ తేలాకే నోటిఫికేషన్ ఇచ్చే ఛాన్స్**

**విజయవాడ,నవంబర్18:** ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు మరింత ఎదురుచూపు తప్పేలా లేదు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగగా ముందుకు వెళ్లాల్సి ఉండడంతో తో డీఎస్సీ ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ నోటిఫికేషన్ నుంచే వర్గీకరణ తీర్పు అమలు చేయాలని వచ్చిన విజ్ఞప్తితో దీనిపై ప్రభుత్వం అధ్యయనం చేస్తోంది. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా నోటిఫికేషన్ వేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయాలని చూస్తోంది. అందుకే ఆలస్యమవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదవీ బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ముఖ్యమంత్రి చంద్రబాబు డీఎస్సీ ÷ల్‌పై సంతకం చేశారు. అయితే ముందుగా టెట్ నిర్వహించాలని చాలా మంది అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఆలస్యం చేసి ముందుగా టెట్ నిర్వహించారు. ఈ మధ్య ఆ పరీక్ష ఫలితాలను కూడా విడుదల చేశారు. ఇప్పుడు నోటిఫికేషన్ వేసే సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలన్న డిమాండ్‌లు తెరపైకి వచ్చాయి. లేకుంటే వచ్చే డీఎస్సీ నాటికి తామంతా నష్టపోతామంటూ చాలామంది ఎస్సీ నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఓ ప్రత్యేక కమిషన్‌ను వేసింది. సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా స్టడీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను నియమించింది. రెండు నెలల్లో నివేదిక ఇవ్వాలని రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీ చేసింది. ఆ నివేదిక వచ్చిన తర్వాతే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి డీఎస్సీ నియామకాలు పూర్తి చేసి కొత్త ఉపాధ్యాయులతో స్కూల్స్ ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాస్త ఆలస్యమైనా సరే అనుకున్నట్టుగానే పక్రియ పూర్తి అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఒకట్రెండు రోజుల్లో దీనిపై క్లారిటీ ఇవ్వాలని నిర్ణయించింది. విలైతే సభలో ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఈ మధ్య కాలంలో పదే పదే డీఎస్సీ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. వీలు చిక్కినప్పుడల్లా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి. అయితే తాము ఇచ్చిన మాట ప్రకారం నోటిఫికేషన్ వస్తుందని మంత్రి లోకేష్ పదే పదే చెబుతున్నారు. వచ్చే విద్యాసంవత్సరం నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేస్తామని అంటున్నారు. ముందు నుంచి అదే చెబుతున్నామని దానికి కట్టుబడి ఉన్నామని వివరిస్తున్నారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. పెన్షన్ ఇవ్వడం అన్నది హక్కు అన్నారు. దీనిని ఇప్పుడు ఏవేవో కారణాలు చూపి ఆపడం సరికాదన్నారు. గత జగన్ ప్రభుత్వం చెబుతున్న జిపిఎస్‌ను అంగీకరించ బోమని తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో ఒక్క డిఎస్‌సి కూడా ఇవ్వలేదని, ఇప్పుడు ఖాళీలను గుర్తించి అన్నీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అవలంబిస్తోన్న ఏకపక్ష ధోరణిని విడనాడాలన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, పోలీసులు, డిగ్రీ, జూనియర్ కళాశాల అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు 60 నుండి 62 సంవత్సరాల కాల పరిమితి పెంపును ఎయిడెడ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గురుకుల ఉపాధ్యాయులు, గ్రంథాలయ శాఖ ఉద్యోగులు, యూనివర్సిటీ నాన్ టీచింగ్ ఉద్యోగులకూ వర్తింపజేయాలని కోరారు.

# వాహన వినియోగదారులకు శుభవార్త

**- ఇవి వాహనాలతో తగ్గనున్న భారం - ఎలక్ట్రిక్ వాహనాలతో పెరగనున్న మైలేజీ**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్18:**తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకనిర్ణయం తీసుకుంది. ఇవి వాహనాలను ప్రోత్సహించడం ..తద్వారా కాలుష్యా నికి కళ్లెం వేయడం వంటి బృహత్తర నిర్ణయం ప్రకటించింది. దీంతో వాహన కొనుగోలుదారుకలు కూడా భారీ ఊరట దక్కనుంది. అలాగే కాలుష్యం కూడా తగ్గనుంది. ఢిల్లీలోఅను సరిస్తున్న ఈ విధానంతో మనకు మేలు జరుగనుంది. ఎలక్ట్రిక్ వెహికిల్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ పాలసీ 2020-2030 పేరుతో కాలుష్య నియంత్రణ కొత్త పాలసీని తీసుకొచ్చింది. ప్రమాదాల నివారణ, కాలుష్య నియంత్రణకు ఈ విధానం తెచ్చింది. జీవో నెంబర్ 41 ద్వారా తీసుకొచ్చే ఈ విధానం 2026 వరకు అమల్లో ఉంటుంది. తెలంగాణను కాలుష్యరహితంగా మార్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెబుతోంది. విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడానికి భారీగా రాయితీలు ఇస్తోంది. తెలంగాణలో విద్యుత్‌తో నడిచే టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్పోర్ట్, బస్సులకు వంద శాతం పన్ను రాయితీ ఇవ్వనున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం కూడా విద్యుత్ వాహనాలను రోడ్లపైకి భారీగా తీసుకురానుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో దాదాపు 3 వేలకుపైగా ఈవీలను ప్రవేశపెట్టనుంది. ఎలక్టిక్ర్ వెహికల్స్ ద్వారా కాలుష్యం తగ్గడమే కాకుండా వినియోగదారుల డబ్బులు కూడా ఆదా ఆవుతాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన ఈ ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలు లో ఉంటుంది. రాష్ట్రంలో 15 సంవత్సరాల దాటిన వాహనాలు స్క్రాప్ చేయాలని చెప్పామని అందుకు తగ్గట్టుగానే జిల్లాల్లో ఆటోమాటిక్ టెస్టింగ్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన వాహనాలతో కాలుష్య మాత్రమే కాకుండా ప్రమాదాలు పెరిగి పోతున్నాయి. ఇలాంటివి తెలంగాణ వ్యాప్తంగా దాదాపు 12 లక్షలు ఉన్నట్టు గుర్తించారు. ఇందులో 75 శాతం టూ వీలర్స్ ఉన్నాయని తెలిపారు. వాటిని కచ్చితంగా స్క్రీప్ చేయాల్సిందేనన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పాలసీతో అనేక ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న నియంత్రణలు ఎత్తేయడంతో ప్రజలు కూడా ఈవీలను కొనేందుకు ముందుకు వస్తారని భావిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఫీజులు, రోడ్డు టాక్స్, రెట్రో ఫిట్మెంట్ ఇన్సెంటివ్‌లు కూడా ఇవ్వబోతోంది. టూ వీలర్లు నుంచి 4 వీలర్లు, కమర్షియల్ వెహికల్స్, టాక్సీలు, టూరిస్టు క్యాబ్‌లు, సొంత కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, బస్సులు వంటి దాదాపు పది రకాల వాహనాలకు 100శాతం రోడ్ టాక్స్, రిజిస్ట్రేన్ ఫీజు, లైఫ్ ట్యాక్స్ పూర్తిగా మినహాయింపు ఇస్తున్నారు. ఇప్పటి వరకు ఉన్న నిబంధనల ప్రకారం రూ. 469కోట్ల వరకు వినియోగదారులకు పన్ను మినహాయింపులు లభించింది. ఇందులో అందులో రూ.300 కోట్లు ఈవీలదే. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు పది రకాల వాహనాలకు పన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో పెరిగిన ఎలక్టిక్ర్ వెహికల్స్‌కు అనుగుణంగానే ఛార్జింగ్ పాయింట్స్ కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. వాహన సారథిలో తెలంగాణ చేరుతుందన్నారు. వాహనదారులు పొల్యూషన్ టెస్ట్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్న ఆయన... లైసెన్స్ రోడ్ సేఫ్టీపై ఇచ్చే ముందే అవగాహన కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు.

# సొంత నియోజకవర్గంలోనే భూములు లాక్కున్నాడంటే

**- సీఎం ఎంత దుర్మార్గుడో తెలుస్తుంది**

**- రైతుల జీవనాధారాన్ని గుంజుకుంటే ఏలా బతుకుతారు? - మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



**తొలి సమయంహైదరాబాద్, నవంబర్ 18:** సీఎం సొంత నియోజకవర్గంలో గిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఆ భూములను ఆధారంగా చేసుకొని బతుకుతున్న వారి జీవనాధారాన్ని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. లగచర్లలో అర్ధరాత్రి సమయంలో పోలీసులు సృష్టించిన అరాచకంపై బాధితులు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాలోతు కవితతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. గత 9 నెలలుగా తమ భూములు ఇవ్వమని లగచర్ల రైతులు చెబూతునే ఉన్నారని సత్యవతి రాథోడ్ అన్నారు. భూములు తీసుకుంటామంటే ఆవేశంలో కొంతమంది దాడి చేశారని చెప్పారు. దాన్ని సాకుగా చూపి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. అర్ధరాత్రి కరెంట్ తీసేసి, ఇంటర్ నెట్ బంద్ చేసి మహిళలను హింసించారని.. కొట్టారని.. బూతులు తిట్టారని అన్నారు. 51 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టారని.. ఊళ్లో ఉన్న మగవాళ్లంతా పారిపోయారని చెప్పారు. మళ్లీ ఏం చేస్తారోనని ఇప్పటికీ భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ధర్మ పోరాటానికి అండగా ఉండాలని రైతులు అన్ని పార్టీల నాయకులను కోరారని సత్యవతి రాథోడ్ తెలిపారు. బీఆర్ఎస్ వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికీ కూడా పోలీసులు గ్రామంలోకి వచ్చి ఇంకా అరెస్ట్ లు చేస్తున్నారని పేర్కొన్నారు. బాధితులకు ఉరి శిక్ష పడుతుందని రేవంత్ రెడ్డి సోదరుడు బెదిరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ భూములు గుంజుకుంటామని చెబుతున్నాడని మండిపడ్డారు. ఢిల్లీలో మాత్రమే న్యాయం జరుగుతుందని భావించి ఇక్కడకు వచ్చామని తెలిపారు. జాతీయ మానవహక్కుల కమిషన్ ను కలిసి పోలీసులు చేసిన అఘాయిత్యాలపై వివరించామని స్పష్టం చేశారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళ కమిషన్ ను కూడా కలుస్తామని వెల్లడించారు. న్యాయం జరుగుతుందని భావిస్తున్నామని అన్నారు.. రాష్ట్రపతి కూడా ఆదివాసీ బిడ్డే అని.. ఆమె మాకు సమయం ఇస్తే వారికి కూడా ఈ సంఘటనను వివరిస్తాని తెలిపారు. కొద్ది రోజులుగా బాధితుల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని అన్నారు. లగచర్ల బాధితులందరికీ బీఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు. తండ్రుల వారసత్వంగా వచ్చిన భూములను ఫార్మా కంపెనీ ఇవ్వాలని అంటున్నారని మాలోతు కవిత అన్నారు. ఫార్మా సిటీ కోసం గత ప్రభుత్వం ఇప్పటికే భూములు సేకరించిందని.. దాన్ని కాదని గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి లాక్కుంటున్నాడని మండిపడ్డారు.

## పదవ తరగతి విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్ష

**హుజురాబాద్ /నవంబర్ 18**

సోమవారము రోజున హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హుజరాబాద్ పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతి పూలే వెనుకబడిన తెగల బాలుర గురుకుల పాఠశాల లో (సైదాపూర్ శాఖ)10వ తరగతి చదువుతున్న 70 మంది విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్షను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ గణిత టీచర్) నిర్వహించి బహుమతులను ప్రిన్సిపాల్ అక్కారపు రాణి, హుజురాబాద్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది. మొదటి బహుమతిగా వి అజయ్ కు శంకర్ నారాయణ తెలుగు -ఇంగ్లీష్ మీడియం డిక్షనరీ , మెమొంటో ద్వితీయ బహుమతిగా యు శివకుమార్ కు మెమొంటో అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గణిత అధ్యాపకులు టి.రాజు, నరేష్, ఉదయ్, శ్రీధర్, సదయ్య, ఆర్ సంతోష్, రాజేందర్,వీరుషమహిళా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీలపై సీఎంకు
# ఎందుకంత ప్రేమ

**జనాల కంటే మీకు ఫార్మా కంపెనీలే ముఖ్యమా..?**

**పోలీసుల వైఫల్యంతో లగచర్ల ఘటన**

**బాధితులతో ములాఖత్ అయిన బీజేపీ నాయకులు డీజే అరుణ, ఈటల రాజేందర్**



**తొలి సమయం,హైదరాబాద్, నవంబర్ 18 :** ఫార్మా కంపెనీలపై ముఖ్యమంత్రికి ఎందుకంత ప్రేమ అని బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న 16 మంది లగచర్ల బాధితులతో బీజేపీ ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ములాఖత్ అయ్యారు. అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ.. ఓటేసి గెలిపించిన జనాల కంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని నిలదీశారు. లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీకి భూములు ఇవ్వబోమని రైతులు 8 నెలలుగా ఆందోళన చేస్తున్నారని ఎంపీ డీకే అరుణ అన్నారు. బలవంతంగా భూములు లాక్కుంటామని అధికారులు చెప్పడంతో రైతులు ఆగ్రహానికి గురయ్యారని పేర్కొన్నారు. రైతులు ప్రజాభిప్రాయ సేకరణను బహిష్కరించారని చెప్పారు. వాస్తవంగా ప్రజాభిప్రాయ సేకరణకు రాకపోతే కలెక్టర్ ఒక్కరే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. పోలీసుల వైఫల్యంతోనే లగచర్ల ఘటన జరిగిందని డీకే అరుణ అన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని తెలిపారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారన్నారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారని పేర్కొన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్లను వదిలేసి మిగతా వాళ్లను అరెస్ట్ చేశారని అన్నారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్లను కలిసి మాట్లాడితే బాగుండేదని అన్నారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని స్పష్టం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా ఎందుకు అడ్డుకున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే మా నియోజకవర్గం బాగుంటుందని అనుకుంటే మీరు జనాలపై కక్ష కట్టారన్నారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకని నిలదీశారు. ఓటేసి గెలిపించిన జనాల కాంటే మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా అని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారని డీకే అరుణ తెలిపారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారని మండిపడ్డారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దని.. నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యమని అన్నారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమని అన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలని.. ఒప్పించి భూములు తీసుకోవాలని సూచించారు.

## ఆక్రమణలను కూల్చిన హైడ్రా



**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్ 18:**రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు మళ్లీ కొనసాగుతు న్నాయి. సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఉదయం మరిన్ని కూల్చివేతలను మొదలుపెట్టాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీలో 848 సర్వే నంబర్‌లో ఉన్న నిర్మాణాన్ని నేలమట్టం చేశాయి. భారీ యంత్రాలతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు అమీన్‌పూర్ పరిధిలోని పలు నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు సమీపంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కాగా, రహదారిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు చెబుతున్నారు.

## కడియం శ్రీహరిని పర్వతగిరికి పంపించే వరకు నిద్రపోను : తాటికొండ రాజయ్య

**తొలి సమయం స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 18:** నియోజకవర్గంలో నువ్వైనా ఉండాలి.. నేనైనా ఉండాలని కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత తాటికొండ రాజయ్య స్పందించారు. కడియం సవాలును స్వీకరిస్తున్నానని చెబుతూ ఒక వీడియోను రిలీజ్ చేశారు. కడియం శ్రీహరి స్థానికేతరుడు అని.. ఆయన్ను పర్వతగిరి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో నువ్వో నేనో మిగలాలని కడియం శ్రీహరి అంటున్నాడని.. ఆయన ఎక్కడ కూడా తనకు పోటీ రాలేదని రాజయ్య అన్నారు. తాను వరుసగా నాలుగుసార్లు గెలిచానని గుర్తుచేశారు. కడియం శ్రీహరి ప్రజా నాయకుడు కాదని.. రాజకీయ నాయకుడు మాత్రమేనని విమర్శించారు. కడియం స్థానికేతరుడు అని.. ఆయన్ను తప్పకుండా తరిమికొడతానని అన్నారు. కడియం శ్రీహరి విసిరిన సవాలును స్వీకరిస్తున్నా అని తాటికొండ రాజయ్య అన్నారు. ' నేను ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా.. ఇక్కడే ఉంటా.. రేపు ఛస్తే ఇక్కడే నన్ను బొంద పెడతారు. 'అని చెప్పారు. కానీ నిన్ను స్థానికేతరుడిలాగే గుర్తిస్తారని కడియం శ్రీహరిని ఉద్దేశించి రాజయ్య పేర్కొన్నారు. ఆయన్ను పర్వతగిరికి పంపించే వరకు నిద్రపోనని స్పష్టం చేశారు. సత్యహరిశ్చంద్రుడిలా నీతిమంతుడి నని కడియం శ్రీహరి డబ్బా కొట్టుకోవడం సిగ్గు చేటు అని రాజయ్య విమర్శిం చారు. ఆయన అనేక అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతి తిమింగలంలా అయ్యాడని అన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101